# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / ( LITERATURE )

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు<br>*Time Allowed : **Three Hours*** | గరిష్ఠ మార్కులు : **250**<br>*Maximum Marks : **250*** |

---

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

***ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింది పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :***

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడి**టికైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరున క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టి వేయక పోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

## SECTION A

**Q1. ఈ క్రింది పద్య భాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి :** *10×5=50*

(a) ఈ క్రింది పద్యంలోని భావి కథార్థవ్యంజకమైన భావాన్ని, అక్షర రమ్యతను ఆవిష్కరించండి : *10*

అతిరుచిరా గతుండయిన యాతనికిన్ హృదయప్రమోదమా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులాసి లాప వ
ర్జిత కుసుమాక్షతా వళులు సేసలు వెట్టిన యట్టిరైరి సం
పత దళినీ నినాద మృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్

(b) ఈ కింది పద్యంలోని వాక్యరచనా శిల్పాన్ని, శబ్ద ప్రయోగ వైచిత్రిని వివరించండి : *10*

పగ యడగించు టెంతయు శుభం, బదిలెస్స, యడంగునే పగం
బగ ? వగ గొన్న మార్గొనక పల్కక యుండగా వచ్చునే ? కడుం
దెగ మొదలెత్తే పోవఁ బగ దీర్పగ వచ్చిన గ్రౌర్యమొందు, నే
మిగతి దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు గేశవా !

(c) ఈ కింది పద్యంలోని అలంకార విశేషాలను సమీక్షించండి : *10*

పాటలాంశు జటాభార భాసురుండు
భార్గవుడు వోలె నోలాడె భాస్కరుండు
రాగరక్తచ్ఛటా నిర్ఘర ప్రపూర్ణ
చరమ సంధ్యా శమంత పంచక నదముల

(d) ఈ క్రింది పద్యం ద్వారా స్త్రీ హృదయంలోని భావావేశాలను కవి ఏవిధంగా ఆవిష్కరించాడు : *10*

అపుడు మనంబులోన ననయంబుఁ బతిం దలపోసి, యిట్టి ఘో
రపుఁ చెనువాన నెట్లయితో ప్రాణవిభుండ యటంచు నీకు బా
పపు బువు దోట పాట్లెచటఁ బ్రాప్తములయ్యె నటంబు, నెంతయు
న్విపుల తరార్తిఁ జేడ్పడుచు నింగిఁ బొరింబొరిఁదొంగి చూచుచున్

(e) ఈ కింది పద్యాన్ని పౌరాణిక దృష్టితో వ్యాఖ్యానించండి : 10

కదలకుమీ ధరాతలమ, కాశ్యపిఁబట్టు, ఫణీంద్ర భూవిషా
స్యదులను బట్టు, కూర్మమ రసాతల భోగి ఢులే కులే శులన్
వదలక పట్టు, ఘృష్టి ధరణీ ఫణి కచ్ఛప పోత్రి వర్గమున్
బొదువుచుఁ బట్టుడీ కరులు, భూవరుఁడీశుని చాప మెక్కిడున్

**Q2.** (a) దుష్యంత చరిత్రలో నన్నయ గారి నానా రుచిరార్థ సూక్తి నిధిత్వము ఎంత వరకు సార్థకమైనదో విశదీకరించండి. 20

(b) శ్రీకృష్ణరాయబారంలో తిక్కన ప్రదర్శించిన పాత్రల మానసిక సంఘర్షణలను విశ్లేషించండి. 20

(c) మొల్ల రామాయణం అవతారిక ద్వారా కవయిత్రి హృదయాన్ని ఆవిస్కరించండి. 10

**Q3.** (a) ఆంధ్రనాయక శతకంలో కవి చూపినవ్యంగ్యవైచిత్రిని వివరించండి. 20

(b) గుణనిధి కథద్వారా శ్రీనాధుని వర్ణనా నైపుణ్యాన్ని ఆవిష్కరించండి. 20

(c) శాలీనుని పాత్రను మనస్తత్వశాస్త్ర నేపథ్యంలో విశ్లేషించండి. 10

**Q4.** (a) తెలుగు రామాయణాలలో మొల్ల రామాయణ వైశిష్ట్యాన్ని తెలపండి. 20

(b) సుగాత్రి శాలీనుల కథలో పింగళిసూరన ప్రదర్శించిన అపూర్వ కథాసంవిధానవైచిత్రిని విశదీకరించండి. 20

(c) శ్రీకృష్ణ రాయబార ఘట్టం ద్వారా తిక్కన భారతీయ తత్త్వాన్ని ఆవిష్కరించిన తీరును సమీక్షించండి. 10

## SECTION B

**Q5.** (a) ఈ కింది పద్యంలో కవి ఆవిష్కరించిన వ్యంగ్యార్థ రసభావతీవ్రతను వివరించండి : *10*

హృదయము లేని లోకము సుమీయిది మాపుల బశ్చిమంబుగా
నుదయము తూర్పుగా నడుచు చుండు సనాతన ధర్మ ధేనువుల్
పిదికిన పాలు పేదకు లభింపవు శ్రీగలవారి యాజ్ఞలోఁ
బెదవి గదల్ప జాల రరవింద భావ ప్రముఖామృతాం ధముల్

(b) ఈ కింది పద్యంలోని భావాన్ని భావకవితా లక్షణాలతో సమన్వయించండి : *10*

మీరు మనసారగా నేడ్వనీరు నన్ను
నమ్మ విడువుడు ! ఒక్కసారినన్నువిడిచి
నంత నేకాంతయవనికా భ్యంతరమున
వెక్కివెక్కి రోదింతును, వెసువు లేక
విరతిలేక దుర్భరశోక విషమగతు
లేడ్చివైతు, ఎలుగెత్తి యేడ్చి వైతు
ఈమహాదానంద వీచికాస్తోను డోలి
కాగ్రములనింక నేనాట్యమాడలేను

(c) ఈ కింది గేయంలోని మార్క్సిస్టు దృక్పథాన్ని సమీక్షించండి : *10*

పదండిముందుకు ! పదండి త్రోసుకు !
మరో ప్రపంచపు కంచు నగారా
విరామ మెరుగక మ్రోగింది !
త్రాచులవలెనూ, రేచులవలెనూ

ధనంజయునిలా సాగండీ !
కనబడ లేదా మరో ప్రపంచపు
అగ్ని కిరీటపు ధగ ధగలు,
ఎఱ్ఱ బావుటా నిగనిగలు,
హోమ జ్వాలల భుగభుగలు

(d) ఈ కింది కవితా ఖండికల ద్వారా పాత్రల భావోద్వేగాన్ని కవి ఏవిధంగా ఆవిష్కరించాడో వివరించండి : *10*

ఆమె ఆక్రందనము విని కా
టయ్యవేముని గుండె నేలను
చీల్చుకొని ఉప్పొంగిపడివ
చ్చెను కవోష్ణాశ్రువుల ధారలు

అతడు దుఃఖించకము చెల్లీ
యనుచు ఆశ్వాసించు చుండెను
ఆమె 'అన్నా' యనుచు ఆతని
అడుగులంబడి యేడ్చు చుండెను

(e) ఈ కింది పద్యంలోని కవిహృదయాన్ని ఆవిష్కరించండి : *10*

శిలవోలెన్ గదలంగ లేక హృదయ స్నిగ్ధార్ద్ర సద్భావనా
ఖిల చైతన్యుడనై పురావిదిత వేంగేపూజ్య సామ్రాజ్య గా
థల యోజించుచు నాంధ్రపల్లవ నరేంద్ర శ్రీయశస్సుంభమున్
బలె నిల్చుంటిన యాపవిత్ర ధరణీ భగంబునందీ గతిన్

**Q6.** (a) కర్పూర వసంతరాయలు ఖండ కావ్యంలో నారాయణ రెడ్డిగారు ప్రదర్శించిన నాటకీయ శిల్పాన్ని, సంవాదాత్మక శైలీ విన్యాసాన్ని విశదీకరించండి. *20*

(b) అల్పజీవి నవలలోని మనోవైజ్ఞానిక సిద్ధాంతాల ప్రతి ధ్వనులను విశ్లేషించండి. *20*

(c) "కృష్ణ పక్షం కరుణ రసాత్మకమైన కావ్యం" అని చెప్పే విమర్శనాభిప్రాయాన్ని సమీక్షించండి. *10*

**Q7.** (a) గురజాడ దృక్పథంలో మహిళ అంటే ఏమిటో నిర్వచించి వారి కథల్లోని మహిళా చైతన్యాన్ని విశ్లేషించండి. *20*

(b) మహా ప్రస్థానంలోని పురాణ ప్రతీకలను పేర్కొని శ్రీశ్రీ వాటిని వర్తమాన సమాజానికి ఏవిధంగా అన్వయించాడో వివరించండి. *20*

(c) ఆత్రేయ యన్.జి.ఓ. నాటకం ద్వారా మధ్యతరగతి మందభాగ్యుల జీవితాల్లోని సంఘర్షణలను ఆవిష్కరించిన తీరును వివరించండి. *10*

**Q8.** (a) గబ్బిలం కావ్యం రచించడానికి జాషువా గారిని ప్రేరేపించిన అంశాలను పేర్కొని తెలుగు సాహిత్యంలో గబ్బిలం వైశిష్ట్యాన్ని విశదీకరించండి. *20*

(b) విశ్వనాథవారు ఆంధ్ర ప్రశస్తిలో ఆంధ్రుల గతవైభవాన్ని స్మరించుకొని నేటి తరాన్ని ఉద్బోధించిన తీరును విశదీకరించండి. *20*

(c) మహిళాభ్యుదయానికి సంబంధించి వివిధ ప్రాంతాలలో వివిధరంగాలలో ఏర్పడిన పరిణామాలను అంచనావేసే కొలమానాలుగా శారదలేఖలను విశ్లేషించండి. *10*